# ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, సదాశివనగర్ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం, మార్చి 3, 2026






# మారిన 'పది' పరీక్షల విధానం

- గతంలో వరుసగా వార్షికపరీక్షలు
- ఈసారి ఒక్కోపరీక్షకు మూడు నుంచి ఐదు రోజుల సమయం
- గ్యాప్ రోజుల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- ప్రణాళిక రూపొందించిన ప్రభుత్వం

**నిజామాబాద్‌మార్చి 2(ప్రజాజ్యోతి):**
పదో తరగతి వార్షిక పరీక్షల విధానంలో ప్రభుత్వం ఈసారి మార్పులు తీసుకువచ్చింది. మారిన విధానం ప్రకారం విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది వరకు వార్షిక పరీక్షలు ఆదివారాలు మినహాయించి వరుసగా నిర్వహించేవారు. ఒక్కో పరీక్షకు మధ్యలో గడువు ఉండేది కాదు. ప్రస్తుతం మారిన విధానం ప్రకారం మార్చి 14 నుంచి ఏప్రిల్ 14 వరకు కొసాగుతాయి. పరీక్షకు మధ్య గ్యాప్‌తో విద్యార్థులు బాగా చదివి పరీక్షలకు సిద్ధమై మంచిమార్కులు సాధించాలన్న లక్ష్యంతో ఈ విధానం అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

- మిగతా 2లో..

# సైబర్ నేర బాధితులకు ఊరట..

**ఉచిత ప్రభుత్వ న్యాయ సహాయం అందజేత**
**- కోల్పోయిన సొమ్మును తిరిగి పొందేందుకు 'లీగల్ ఎయిడ్' సేవలను అందుబాటులోకి.**
**-జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర**



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 02. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా పరిధిలో సైబర్ నేరాల బారిన పడి ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం మరియు జిల్లా న్యాయ విభాగం సంయుక్తంగా కీలక చర్యలు చేపట్టాయి. కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి

- మిగతా 2లో..

## ప్రజావాణిలో ప్రజల అర్జీలకు ప్రాధాన్యం

**ఫిర్యాదులపై తక్షణ స్పందన**
**కమిషనర్ పి.సాయి చైతన్య**



## ఫుడ్ ఇన్స్పెక్టర్ల జాడ ఏది



సుచి శుభ్రత పారిశుద్ధ్యం ఉండదు
మరిగిన నూనెలోనే తినుబండరాలు చేస్తూ ప్రజలకు మోసం చేస్తున్న హోటల్ల యజమానులు

# మారిన 'పది' పరీక్షల విధానం

నిజామాబాద్‌మార్చి 2(ప్రజాజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షల విధానంలో ప్రభుత్వం ఈసారి మార్పులు తీసుకువచ్చింది. మారిన విధానం ప్రకారం విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది వరకు వార్షిక పరీక్షలు ఆదివారాలు మినహాయించి వరుసగా నిర్వహించేవారు. ఒక్కో పరీక్షకు మధ్యలో గడువు ఉండేది కాదు. ప్రస్తుతం మారిన విధానం ప్రకారం మార్చి 14 నుంచి ఏప్రిల్ 14 వరకు కొనసాగుతాయి. పరీక్షకు మధ్య గ్యాప్‌తో విద్యార్థులు బాగా చదివి పరీక్షలకు సిద్ధమై మంచిమార్కులు సాధించాలన్న లక్ష్యంతో ఈ విధానం అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

– గ్యాప్ రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ..

ప్రీఫైనల్ పరీక్షలు ముగియడంతో ప్రత్యేక కార్యాచణ ప్రకారం విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి విద్యాశాఖ ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రీ ఫైనల్ పరీక్షల సమాధాన పత్రాలను దిద్ది వాటిని తల్లిదండ్రులకు పంపించాల్సి ఉంటుంది. విద్యార్థులు ఎక్కడ వెనుకబడి ఉన్నారో, ఎక్కడ తప్పులు రాస్తున్నారో ఉపాధ్యాయులు గుర్తించి సరైన సమాధానాలు రాసేలా చూడాలి. ఈ పరీక్షల ఆధారంగా విద్యార్థులను మూడు గ్రేడ్‌లుగా తయారు చేసి వారిలో సామర్థ్యాలు పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి. పాస్ అయ్యే అవకాశం తక్కువ ఉన్న వారు, యావరేజ్ మార్కులు తెచ్చుకునే వారు, మంచి మార్కులు సాధించేవారు అనే గ్రేడ్‌లుగా విభజించాలి. గ్రేడ్‌ల వారీగా వారికి బోధించాలి. దీనిలో భాగంగా ప్రతిరోజూ సబ్జెక్ టీచర్లు విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో పాటు పాఠ్యాంశాల్లోని ముఖ్యమైన పాఠ్యాంశాలను వివరించి ఐదారు ముఖ్యమైన ప్రశ్నలతో స్లిప్ టెస్ట్‌లు ప్రతిరోజూ నిర్వహించాలి.

– రోజుకు మూడు పీరియడ్‌ల చొప్పున...

వార్షిక పరీక్షలు మొదలయ్యాక హిందీ పరీక్షకు మధ్యలో మూడు రోజులు సమయం ఉంది. ఈ మూడు రోజులు విద్యార్థులు పాఠశాలకు హాజరు కావాల్సి ఉంటుంది. సబ్జెక్టు టీచర్ వారికి రోజుకు మూడు పీరియడ్‌లు నిర్వహించి సబ్జెక్టులో మెరుగైన మార్కులు సాధించేలా శిక్షణ ఇస్తారు. మొదటి పీరియడ్‌లో రివిజన్, రెండో పీరియడ్ ప్రాక్టీస్ టెస్ట్, మూడో పీరియడ్‌లో సమాధాన పత్రాలు దిద్ది తప్పులు సరిచేయడం వంటివి చేస్తారు. గంట సమయంలో 20 నిమిషాలు పాఠ్యాంశ బోధన, 40 నిమిషాలు సమాధానాలు రాసేందుకు కేటాయిస్తారు. ఇలా ప్రతీరోజు సబ్జెక్టు సాధన చేయిస్తారు. ఇలా ప్రతి పరీక్షకు మూడు నుంచి ఐదు రోజుల సమయం ఉంటుంది. మధ్యలో పండుగలు, ఆదివారాలు మినహా యిస్తే మూడు నుంచి నాలుగు రోజుల సమయం లభిస్తుంది.

– పరీక్షల టైం టేబుల్ ఇలా.....

పదోతరగతి పరీక్షల టైం టేబుల్ ఇలా ఉంది. 14న తెలుగు, 18న హిందీ, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజికల్ సైన్స్, 7న బయోలజీ, 13న సాంఘికశాస్త్రం, 14న ఒకేషనల్ పరీక్షలు ఉంటాయి. ప్రస్తుతం వార్షిక పరీక్షలకు కేవలం 11 రోజుల గడువు మాత్రమే ఉంది. ఈలోగా విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి, వార్షిక పరీక్షలు ప్రారంభమైన తర్వాత మూడు నుంచి ఐదు రోజుల గ్యాప్ పీరియడ్‌లో కూడా విద్యార్థులను పాఠశాలలకు రప్పించి ఉపాధ్యాయులు పరీక్షలకు సిద్ధం చేయాల్సి ఉంటుంది.

# బోధన్ లో వెలుగని సెంట్రల్ లైట్లు

## బస్టాండు, షర్బతి కెనాల్ సమీపంలో వెలగని సెంట్రల్ లైట్లు అందకారం

**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్నంలోని బస్టాండ్ సమీపంలో అదేవిధంగా షర్బత్ కెనాల్ సమీపంలో సెంట్రల్ లైట్లు వెలగకపోవడంతో అంధకారంగా ఉంటుందని అక్కడున్న చిరు వ్యాపారస్తులు అదే విధంగా వాహన పదారులు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సెంట్రల్ లైట్లు వెలిగేలా చూడాలని ప్రజలు ప్రయాణికులు వాహన పదాలు కోరుతున్నారు.



**బస్టాండ్కు సమీపంలో ఓ సూపర్ మార్కెట్ ఎదుట వాహనాల పార్కింగ్ గా మారిన వైనం**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్నంలోని బస్టాండ్కు సమీపంలో కొద్దీ దూరంలోనే ఓ పెద్ద సూపర్ మార్కెట్ ఉంది ఆ పెద్ద సూపర్ మార్కెట్ ఎదుట వాహనాలు నిలవడంతో, సూపర్ మార్కెట్ నిర్వాహకులు పార్కింగ్ ప్లేస్ గా మార్చుకోవడం వల్ల ప్రయాణికులు వాహన పదాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై నిగా పెట్టాల్సిన అధికారులు సూపర్ మార్కెట్ నిర్వాహకులు దేశంలోనే పేరు మోసిన వారు కావడం వల్ల వెనుకంజ వేస్తున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితులు ఉన్నాయా లేక మామూలు తీసుకుంటున్నారని అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు ,ఏది ఏమైనా ప్రజలకు మాత్రం ఇబ్బంది అవుతుందని అనేక రోజులవుతున్న దీనిపై సంబంధిత శాఖ అధికారులు ఎందుకు దృష్టి పెట్టడం లేదని చిరు వ్యాపారస్తులు పెడితే వారిపై హంగామా చేసే అధికారులు పెద్ద సూపర్ మార్కెట్ నిర్వాకులపై ఎందుకు పెట్టడం లేదని ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

అలాగే బోధన్ పట్నంలోని బస్టాండ్ నుంచి కళాశాల అదేవిధంగా ఆసుపత్రికి వెళ్లే మార్గంలో విటులకు అడ్డగా మారిందని వారు రోడ్లపైనే నిలబడడం పక్కనే ఉన్న విడిది గృహం వారికి అడ్డగా మారిందని రోడ్లపైనే రాయబారాలు చేసుకోవడం వల్ల మహిళలు విద్యార్థినిలు ప్రజలు ఆ రోడ్డు గుండా వెళ్లాలంటే సిగ్గుతో తలవంచుకొని పోతున్నట్టు చర్చలు వినిపిస్తున్నాయి, సమీపంలో ఉన్న ఓ వసతి గృహం నిబంధనకు విరుద్ధంగా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతుందని దీనిపై నజర్పెట్టే అధికారులు మామూలు తీసుకుంటూ నిర్లక్ష్యం చేస్తున్నారు అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ప్రధానంగా ఆసుపత్రుల ఎదుట కూడా పార్కింగ్ ప్లేస్గా వాహనాలు నిలవడం వల్ల వాహనపుదారులు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ఆస్పత్రుల నిర్వాహకులు పెద్దపెద్ద బిల్డింగు కట్టారు కానీ పార్కింగ్ ప్లేస్ లేకపోవడంతో రహదారులే పార్కింగ్ ప్లేస్ గా మారడం జరుగుతుందని దీనివల్ల ప్రజలు వాహనపుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై చర్యలు తీసుకునే నాదులు కరువయ్యారని వారిపై ఎలాంటి యాక్షన్ తీసుకోకపోవడం వల్ల విచ్చలవిడిగా రహదారులను పార్కింగ్ ప్లేస్గా ఆసుపత్రి నిర్వాహకులు మార్చుకుంటున్నారని దీనిపై అధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్యం చేయకుండా నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# సైబర్ నేర బాధితులకు ఊరట..

డా. సిహెచ్. వితఆర్ఆర్ వరప్రసాద్, సైబర్ క్రైమ్ బాధితులకు ఉచిత ప్రభుత్వ న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) అందించాలని నిర్ణయించారు.సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బు కోల్పోయిన బాధితులు, ఆ నగదును తిరిగి పొందేందుకు (రిటర్న్ ఆఫ్ ప్రాపర్టీ) ప్రక్రియలో భాగంగా సంబంధిత కోర్టుల్లో పిటిషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది.

అయితే, ఆర్థికంగా వెనుకబడిన వారు లేదా ప్రైవేట్ న్యాయవాదులను సంప్రదించే స్తోమత లేని బాధితుల కోసం ప్రభుత్వం తరపున ఉచితంగా 'లీగల్ ఎయిడ్ అడ్వకేట్' సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. బాధితులు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వ న్యాయవాది ద్వారా కోర్టులో పిటిషన్ దాఖలు చేసి, తమ సొమ్మును తిరిగి పొందే చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయవచ్చు.కావున, సైబర్ నేరాల వల్ల నగదు నష్టపోయి, ఆ మొత్తం బ్యాంక్ ఖాతాలలో ఫ్రీజ్ అయి ఉన్న బాధితులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. ఈ ప్రక్రియపై మరిన్ని వివరాల కోసం బాధితులు టోల్ ఫ్రీ నంబర్:15100 లేదా తమ సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా జిల్లా సైబర్ క్రైమ్ సెల్‌ను సంప్రదించగలరు.

## ప్రజావాణిలో ప్రజల అర్జీలకు ప్రాధాన్యం

నిజామాబాద్ రూరల్: మార్చి, 2 (ప్రజా జ్యోతి) జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్., స్వయంగా హాజరై ప్రజల నుండి 34 ఫిర్యాదులను స్వీకరించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల సమస్యలను ఓర్పుతో విన్న కమిషనర్, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్.ఐలు, సి.ఐలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల స్థితిగతులను తెలుసుకుని తగిన మార్గదర్శకాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తుల ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలు చట్టపరంగా, పారదర్శకంగా పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తోందన్నారు. పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువై శాంతిభద్రతల పరిరక్షణలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల ఫిర్యాదులను నేరుగా స్వీకరించి వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## గుర్తు తెలియని వాహనండీ ఒకరు మృతి

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చి. 2

ఇందల్వాయి మండల పరిధిలోని గంగారం తండా గ్రామ శివారులో ఆదివారం రాత్రి డిచ్పల్లి వెళ్లే రోడ్డు ఎన్ హెచ్ 44. జాతీయ రహదారిలో రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రవి పాట మృతి చెందాడు. దాబా యజమాని సమాచారం మేరకు స్థానిక ఎస్సై సందీప్ సంఘటన స్థలానికి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించారు మృతుడు తాండలోని బబ్లు యూపీ ధాబాలో కార్మికుడిగా పనిచేస్తున్నాడని తెలిపారు ఆదివారం రాత్రి రెండు గంటల ప్రాంతంలో దాబా నుండి వెళ్లిపోయి ఎన్ హెచ్ 44 పై నడుస్తుండగా వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఘటన స్థలంలోనే మృతి చెందినట్లు ఎస్సై జి సందీప్ తెలిపారు మృతిని చెందిన ఫటర్ శవం పంచనామా నిమిత్తము జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్ కలిగించినట్లు ఎస్సై తెలిపారు యజమాని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి సందీప్ కుమార్ తెలిపారు



# విద్యాశాఖ కమిషనర్ ని కలిసిన గోత్రాల

**- జంగంపల్లి పాఠశాల పునర్నిర్మాణానికి కమిషనర్ నీ కలిసిన ఎంబిసి కన్వీనర్**
**- గత సంవత్సరం కురిసిన వర్షాలతో పూర్తిగా శిథిలమైన వంటశాల**
**- దీంతో విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి ఇబ్బంది**
**- తరగతి కథలు సైతం శిథిలావస్థకు చేరుకున్నాయి**
**- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులు విద్యార్థులు**
**- పాఠశాలకు పునర్వైభవం తీసుకురావాలని గోత్రాల ప్రయత్నం**
**- మౌలిక వసతులు లేక మరుగున పడుతున్న విద్యాలయం**
**- కార్పొరేట్ స్థాయిలో పాఠశాల నిర్మించాలని విద్యాశాఖ కమిషనర్ కి వినతి**



**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 2 బిక్కనూరు (ప్రజా జ్యోతి)**
భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలతో శిథిలావస్థకు చేరుకుంది. అందులో భాగంగా వంటగది పూర్తిగా ధ్వంసం కాగా, ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలను సమకూర్చాలని, ప్రస్తుత కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే విధంగా ప్రభుత్వ పాఠశాలను నిర్మించే సూచన చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు. పాఠశాల పరిస్థితిని తనిఖీ చేసిన జీపీవో దత్తు, ఎంబీసీ రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్ గోత్రాల శివశంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు "ప్రజా జ్యోతి" పత్రిక ద్వారా పాఠశాల దుస్థితిని గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పత్రికాముఖంగా జంగంపల్లిలో విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం చేత పాఠశాల చాలా అవసరమని, ఇదే విషయమై ఎంఈఓ రాజగంగారెడ్డి పాఠశాల పునర్నిర్మాణానికి అనేకసార్లు ప్రయత్నించారని, అయినప్పటికీ నేటి వరకు నిధులు మంజూరు కాకపోగా పాఠశాల పూర్తి శిథిలావస్థకు చేరుకుందని దీంతో, రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఇబ్బందులు తప్పవని అభిప్రాయపడ్డారు. ఈ కథనంతోనైనా విద్యాశాఖ కమిషనర్ స్పందించి పాఠశాల నిర్మాణానికి పూనుకుంటారని గోత్రాల శివశంకర్ ఆశిస్తున్నాడు.

## గర్గుల్ లో గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ చింతాల దివ్య రవి తేజ గౌడ్

**కామారెడ్డి రూరల్ మార్చి 2 ప్రజా జ్యోతి**
గర్గుల్ గ్రామంలో గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం మరియు భవిష్యత్ కార్యాచరణపై చరిత్రాత్మక గ్రామ సభను సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు ఒకే వేదికపై సమావేశమై గ్రామాభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు తీసుకోవడం విశేషం. ఈ గ్రామ సభకు ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శోభ, జీపీఓ రవి, సీసీ గంగారెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామంలోని వివిధ విభాగాల ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతి శాఖ తమ పనుల పురోగతిని, ఎదుర్కొంటున్న సమస్యలను సభ ముందు వివరించారు.



**అభివృద్ధి పనులపై సమీక్ష**
గ్రామంలో కొనసాగుతున్న రహదారి మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, చెత్త నిర్వహణ, వీధి దీపాల మరమ్మత్తులు వంటి అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. గ్రామంలోని ప్రతి వాడలో మౌలిక వసతులు మెరుగుపరచాలని నిర్ణయించారు.

సంక్షేమ పథకాల అమలు
ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు, పోషకాహార పంపిణీ, గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలపై సమీక్షించారు. పాఠశాలలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం, విద్యార్థుల హాజరు పెంపు వంటి అంశాలపై కూడా చర్చించారు.

ప్రజల సమస్యలకు ప్రాధాన్యం
గ్రామ ప్రజలు నీటి సమస్య, విద్యుత్ అంతరాయం, రహదారి గుంతలు, పారిశుధ్య లోపాలు వంటి సమస్యలను సభ ముందు ఉంచారు. సంబంధిత శాఖ అధికారులు వాటిని శ్రద్ధగా విని తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి కాలపట్టిక రూపొందించాలని నిర్ణయించారు.

సర్పంచ్ ప్రసంగం
ఈ సందర్భంగా సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే గర్గుల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని తెలిపారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు చేయాలని, గ్రామ ప్రజలు కూడా గ్రామ అభివృద్ధిలో చురుకుగా పాల్గొనాలని కోరారు.
ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ సభలు ప్రజాస్వామ్యానికి బలమని, ప్రజల అభిప్రాయాల ఆధారంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ప్రజల విశేష స్పందన
గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించారు. మహిళలు, యువకులు, వృద్ధులు సమానంగా పాల్గొనడం ప్రత్యేకతగా నిలిచింది. సభ విజయవంతంగా ముగిసింది.
గ్రామాభివృద్ధి కోసం సమిష్టి కృషి -- గర్గుల్ గ్రామ సభలో కీలక నిర్ణయాలు

## నీరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 2
బీబీపేట మండలం లో గల మల్కాపూర్ గ్రామంలో దోర్నాల మల్లయ్య గుడిసె బుధవారం రోజున రాత్రి ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ వలన దగ్గమైంది. ఈ విషయం తెలుసుకున్న మల్కాపూర్ గ్రామానికి చెందిన శ్రీగాద స్వామి తన వంతుఅట్టి నిరుపేద కుటుంబానికి సహాయంగా 3000 రూపాయలు మరియు 50 కిలోల బియ్యం ఇచ్చి తన వంతు సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఇట్టి సహాయానికి మల్లయ్య కుటుంబ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలియ జేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామగల్ల నాగరాజు మరియు వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ప్రజావాణి కి 113 దరఖాస్తులు



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 02. (ప్రజాజ్యోతి)**
ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో వీణ, జడ్పీ సీఈఓ చందర్ లతో కలసి అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్ , ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటి పై అర్జీలు స్వీకరించడం జరిగిందని అన్నారు. సంబంధిత అధికారులు అర్జీదారుని సమస్యను క్లుప్తంగా పరిశీలించి పరిష్కరించాలని, తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

## ఫరీద్ పేట్ ఘటనపై కామారెడ్డి కలెక్టర్,ఎస్పీకి జాతీయ ఎస్సీ కమిషన్ నోటీసులు


Government of India
National Commission for Scheduled Castes
Notice
The District Magistrate Kamareddy, Telangana.
The Superintendent of police Kamareddy, Telangana.
Sub: Harassment and Threatening

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 02. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో ఎస్సీ వార్డు సభ్యురాలు డి. ప్రత్యూషపై జరిగిన బెదిరింపుల,అసభ్య పదజాలం ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, మరియు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌కు అధికారిక నోటీసులు జారీ చేస్తూ 15 రోజుల్లో పూర్తి స్థాయి చర్యల నివేదిక సమర్పించాలని ఆదేశించింది.
ఫైల్ నం. ఏపీసిఆర్/ఓఎల్/టీజీ/2026/325436 ప్రకారం, ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలపై వెంటనే విచారణ జరిపి:
ఎఫ్ఐఆర్ నమోదు జరిగిందా? ఎవరెవరిపై కేసులు నమోదు చేశారు?
ఎస్సీ / ఎస్టి (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ) యాక్ట్ వర్తింపజేశారా?
అరెస్టులు జరిగాయా? బాధితురాలికి చట్టపరమైన రక్షణ కల్పించారా?
నష్టపరిహారం చెల్లించారా? అన్న వివరాలను స్పష్టంగా నివేదించాలని ఆదేశించింది. సమయానికి స్పందించకపోతే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ప్రకారం కమిషన్ సివిల్ కోర్ట్ అధికారాలను వినియోగించి సమన్లు జారీ చేసే అవకాశం ఉన్నట్లు నోటీసులో స్పష్టం చేసింది.
గ్రామస్థాయి ప్రజాప్రతినిధిపై బెదిరింపులు, అసభ్య పదజాలం సామాజిక అవమానాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఈ నోటీసు ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా యంత్రాంగం ఈ వ్యవహారాన్ని అత్యంత కఠినంగా తీసుకొని చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.
ఈ పరిణామం జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

## చిన్న ఆత్మకూరు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

**నాగిరెడ్డిపేట్,మార్చి2(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని చిన్న ఆత్మకూరు గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశంలో భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ప్రాథమిక హక్కుల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై భార్గవ్ గౌడ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరం సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ప్రత్యేకంగా ఎక్కడా కూడా అంటరానితనం అసమానతలు లేకుండా ప్రతి పౌరుడు తన ప్రాథమిక హక్కులను తెలుసుకొని, వాటిని చట్టబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ మిద్ధింటి అనిత,ఆర్ఐ మహేందర్ కుమార్,మాజీ జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి,ఏఈవో దివ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

-ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్

నాగిరెడ్డిపేట్,మార్చి2(ప్రజాజ్యోతి): గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని నాగిరెడ్డిపేట్ ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండవ విడత వార్డు సభ్యుల శిక్షణ తరగతులో భాగంగా 14 గ్రామ పంచాయితీల వార్డు సభ్యులకు 5 రోజుల శిక్షణ కార్యక్ర మాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ట్రైనింగ్ అధికారులు వార్డు సభ్యులకు స్థానిక సంస్థల పరిపాలన,అభివృద్ధి కార్యక్రమాలు,పంచాయితీ రాజ్ చట్టంపై అవగహన కల్పించారు.అనంతరం ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వార్డుమెంబర్లకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక మైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు. వార్డుల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు



మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పిస్తు న్నామని చెప్పారు. వార్డు సభ్యులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్ చారీ,ట్రైనింగ్ అధికారులు,వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్‌లో అంగన్వాడీ కేంద్రం తనిఖీ

## గర్భిణులు, చిన్నారులకు పోషకాహారం సకాలంలో అందించాలని సర్పంచ్ సూచన.

పిట్లం, మార్చ్ 02 (ప్రజాజ్యోతి) పిట్లం మండల కేంద్రంలోని అల్లాపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ విజయ పోచయ్య సోమవారం తనిఖీ చేశారు. కేంద్రంలో చిన్నారులు, గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం సకాలంలో పంపిణీ అవుతున్నాయా అని ఆరా తీశారు. పంపిణీ రికార్డులు, హాజరు పట్టికలు, పోషకాహార నిల్వలను పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణులు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే శిశువు ఆరోగ్యంగా జన్మిస్తాడని పేర్కొన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం సమయానికి అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు.అంగన్వాడీ టీచర్ సావిత్రి కేంద్రంలో అమలవుతున్న



కార్యక్రమాలను వివరించారు. పిల్లల బరువు నమోదు, ఆరోగ్య పర్యవేక్షణ, పోషకాహార పంపిణీ విధానంపై వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బస్వరాజ్, గ్రామ మహిళలు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఉగ్రవాయిలో ఉపాధి హామీ పనుల పరిశీలన

## ఏపీవో అన్నపూర్ణ సందర్శన

కామారెడ్డి రూరల్ మార్చి 2 ప్రజా జ్యోతి నాణ్యత, పారదర్శకతపై దృష్టిఉగ్రవాయి గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను ఏపీవో అన్నపూర్ణ విస్తృతంగా పరిశీలించారు. గ్రామంలో కొనసాగుతున్న వివిధ పనుల స్థలాలను ప్రత్యక్షంగా సందర్శించి పనుల ప్రగతి, నాణ్యత, కూలీల హాజరు నమోదు, మస్టర్ రోల్స్ నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, ఉప సర్పంచ్ భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్ ఏపీవోకు గ్రామంలో చేపట్టిన పనుల వివరాలను తెలియజేశారు. చెరువుల పూడికతీత, మట్టి రహదారుల మరమ్మత్తులు, కాలువల శుభ్రపరిచే పనులు, పచ్చదనం పెంపొందించేందుకు మొక్కల నాటకం వంటి పనులు ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్నట్లు వివరించారు.ఏపీవో అన్నపూర్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడం, గ్రామ అభివృద్ధి వేగవంతం చేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు. పనులు కూలీలకు నిరంతర ఉపాధి కల్పించే విధంగా ఉండాలని, వారికి సమయానికి వేతనాలు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు.గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి గ్రామ పాలకవర్గం కట్టుబడి ఉందని తెలిపారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు కూలీలకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు, గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో పిలుపునిచ్చారు. ఉగ్రవాయి గ్రామంలో ఉపాధి హామీ పనులు సక్రమంగా కొనసాగుతుండటంపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.




# నిత్య అన్నదానానికి విరాళం



కామారెడ్డి (ఆర్ సి) బిక్కనూరు, మార్చి 2 (ప్రజాజ్యోతి) బిక్కనూరు పట్టణంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయానికి నిత్య అన్నదాన కార్యక్రమం లో భాగంగా మెదక్ జిల్లా, రామాయంపేట మండలంలోని, పర్వతాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి దంపతులు ఆలయ నిత్య అన్నదానానికి 5000/- రూపాయలను విరాళంగా ఆలయ అనువంశిక అర్చకులైన కొడకండ్ల రామగిరి శర్మ కి అందించి, స్వామివారికి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# పెద్దమల్ల రెడ్డి గ్రామ సర్పంచ్ కి సన్మానం



కామారెడ్డి (ఆర్ సి) బిక్కనూరు, మార్చి 2 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ సర్పంచ్ కోడూరి సాయగౌడ్ అనతి కాలంలోనే గ్రామానికి అందిస్తున్న సేవలకు గాను, రాగట్లపల్లి గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు సామా తిరుమలరెడ్డి సన్మానించడం జరిగింది. అదేవిధంగా రెడ్డి సంఘం అధ్యక్షుని సాయగౌడ్ సన్మానించడం జరిగింది.

# ఉపాధి హామీ పనులు ప్రారంభం



రామారెడ్డి మార్చ్ 02 (ప్రజాజ్యోతి) రామారెడ్డి మండలంఅన్నారం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ లత శ్రీనివాస్, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దయానంద్, టెక్నికల్ అసిస్టెంట్ నరసయ్య, వార్డు మెంబర్స్ సాయిరాం గౌడ్, దేవదాస్, ఎల్లయ్య, కారాబర్ రాజేందర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని కలిసిన సర్పంచ్

రామారెడ్డి మార్చ్ 02 (ప్రజాజ్యోతి) రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ అటికెల కిషన్ యాదవ్ రాష్ట్ర మాజీ మంత్రితలసాని శ్రీనివాస్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇటీవల జరిగిన కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో ప్రభాకర్ యాదవ్ కౌన్సిలర్ గా ఎన్నికైన సందర్భంగా జిల్లా యాదవ సంఘం నేతలు మాజీ మంత్రి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో అటికేల మల్లేష్ యాదవ్ , మంచాల లింగం యాదవ్, యాది యాదవులు, పాల్గొన్నారు.



# ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో వినూత్న విద్యా విధానం

-మధ్యాహ్న భోజనం అనంతరం గ్రూప్ స్టడీ

-- రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలన్న గ్రామ ప్రజల ఆకాంక్ష



**కామారెడ్డి రూరల్ మార్చి 2 ప్రజా జ్యోతి**

ఇస్రోజీవాడి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు రంజిత ప్రవేశపెట్టిన వినూత్న ఆలోచన విధానం విద్యా రంగంలో ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులు ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా, చదువులో మరింత మెరుగుపడేలా ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

సాధారణంగా మధ్యాహ్న భోజనం తరువాత పిల్లలు ఆటలలో గడిపే సమయాన్ని సద్వినియోగం చేయాలనే లక్ష్యంతో రంజిత ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. విద్యార్థులను ఐదుగురు నుంచి ఆరుగురు చొప్పున చిన్న చిన్న గ్రూపులుగా విభజించి, ప్రతి గ్రూప్‌కు ఒక నాయకుడిని నియమిస్తున్నారు. ఆ నాయకుడు తన గ్రూపులోని విద్యార్థులను సమన్వయం చేస్తూ పాఠాలు చదివించడం, రాయించడం, సందేహాలు నివృత్తి చేయించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ముఖ్యంగా చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఈ విధానం ఎంతో మేలు చేస్తోంది. గ్రూపులో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఇతరులకు సహాయం చేయడంతో పరస్పర సహకారం పెరుగుతోంది. ఈ విధానంతో విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, క్రమశిక్షణ మరియు సమూహ చైతన్యం అభివృద్ధి చెందుతున్నాయి.

పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, "ఈ గ్రూప్ స్టడీ విధానం వల్ల పిల్లలలో చదువు పట్ల ఆసక్తి గణనీయంగా పెరిగింది. రోజువారీ పాఠాల పునశ్చరణ జరుగుతున్నందున పరీక్షల సమయంలో ఒత్తిడి తగ్గుతోంది" అని తెలిపారు. తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ పిల్లల్లో వచ్చిన మార్పును స్పష్టంగా గమనిస్తున్నామని చెప్పారు.

గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "ఇలాంటి మంచి ఆలోచన విధానం ఒక్క ఇస్రోజీవాడి పాఠశాలలో మాత్రమే కాకుండా, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలి. ప్రభుత్వం దీనిని ఆదర్శంగా తీసుకుని విద్యా రంగంలో విస్తృతంగా ప్రవేశపెట్టాలి" అని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొని ఉపాధ్యాయురాలు రంజితను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా ఇది ఒక కీలక ముందడుగు అని వారు అభిప్రాయపడ్డారు.

విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడాలనే సంకల్పంతో ప్రారంభమైన ఈ వినూత్న కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ఆప్ ఆద్మీకి పార్టీ కి రాజీనామా రాజాధికారి పార్టీలో చేరిక



**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 02 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ ఆకుల హన్మడ్లు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ తాహిర్. ఆధ్వర్యంలో ఆమ్ ఆఫ్ ది పార్టీకి రాజీనామా చేసి చాలామందితెలంగాణ రాజాధికారి పార్టీలో మల్లన్న సమక్షంలో చేరడం జరిగింది. కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సబ్బిడి రమేష్. బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జిగా గాండ్ల సుధీర్ . డి రాజుని బాన్సువాడ టౌన్ అధ్యక్షులుగా. గాండ్ల అశోక్ ని బోర్లిం గ్రామ కమిటీ అధ్యక్షులుగా. వీరికి నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డోంగ్లి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాజు రైతు విభాగం అధ్యక్షులు సింగారపు సిద్దయ్య మరియు పిడిఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్లచెరువు బాలు తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో హోలీ సంబరాలు

**కామారెడ్డి రూరల్ మార్చి ప్రజా జ్యోతి**

ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో హోలీ పండుగను ఎంతో ఉత్సాహంగా, ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల కలర్లతో ఒకరికొకరు పూసుకుంటూ, ఆటపాటలతో, డ్యాన్సులతో పాఠశాల ప్రాంగణాన్ని సందడిగా మార్చారు. చిన్నారుల నవ్వులు, కేరింతలు, పాటలు, నృత్యాలు హోలీ సంబరాలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ హోలీ పండుగ సామరస్యానికి, స్నేహభావానికి ప్రతీక అని తెలిపారు. పండుగలను కేవలం ఆనందానికి మాత్రమే కాకుండా సాంప్రదాయాల పరిరక్షణకు, ఐక్యతకు చిహ్నంగా జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు రంజిత, మౌనిక, జ్యోతి విద్యార్థులతో కలిసి నృత్యాలలో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, జానపద పాటలు, సమూహ నృత్యాలతో తమ ప్రతిభను చాటుకున్నారు.హోలీ సందర్భంగా పాఠశాల ప్రాంగణం అంతా రంగుల మేళవింపుతో కళకళలాడింది. ప్రతి తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో పాల్గొనడం విశేషం. ఉపాధ్యాయులు విద్యార్థులకు సురక్షితంగా హోలీ జరుపుకోవడం గురించి అవగాహన కల్పించారు.

అదేవిధంగా, వచ్చే విద్యాసంవత్సరానికి ప్రభుత్వం అందించనున్న ఉచిత పాఠశాల యూనిఫామ్‌ల స్టిచ్చింగ్ కోసం గ్రామ మహిళా సంఘ సభ్యులు విద్యార్థుల కొలతలు తీసుకున్నారు. గ్రామ మహిళా సంఘం సభ్యులు వాణి, సౌజన్య, రామ తదితరులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రతి విద్యార్థికి సరైన కొలతలతో నాణ్యమైన యూనిఫామ్‌లు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు కూడా హాజరై



విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యతో పాటు పండుగల ద్వారా సాంస్కృతిక విలువలు, ఐక్యత, సామాజిక బాధ్యతలను పెంపొందించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పాఠశాల యాజమాన్యం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. హోలీ సంబరాలు మరియు యూనిఫామ్ కొలతల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంతో పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో నిండిపోయింది.

## అంగన్వాడిలో అక్షరాభ్యాసం, అన్నప్రసాదం

**రాజంపేట మార్చి 2 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని పెద్దాయిపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో సోమవారం అక్షరాభ్యాసం, అన్నప్రసాదం కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కమిషెట్టి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు విద్యారంభం చేయించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి నిబంధనలను కచ్చితంగా పాటించాలని, సమయపాలనతో కేంద్రాన్ని నిర్వహించాలని సూచించారు. పిల్లలకు పుష్కరమైన, పోషకాహార వంటలు అందించాలని, వారి ఆరోగ్యం--భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ టీచర్ మరియు ఆయాకు సూచించారు. అంగన్వాడీ టీచర్ సోని మాట్లాడుతూ చిన్నారులు విద్యలో రాణించేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించారు. కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా హర్షాతిరేక వాతావరణంలో సాగింది.



# త్యాగ శీలి "హోలిక"

**కామారెడ్డి రూరల్ మార్చ్ 2 (ప్రజా జ్యోతి)**

హోలీ పండుగ రోజున రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో పండుగ జరుపుకోవడం రివాజు. పురాణాల ప్రకారం హటరీళీ పండుగకు ఒక ప్రాశస్త్యం ఉంది. హిరణ్యకశ్యపుని సోదరి హటరీలిక దగ్ధమైన వృత్తాంతానికి ప్రతీకగా హటరీళీ వ్యాప్తిలోకి వచ్చిందని తెలుస్తోంది. దైవ భక్తి కలిగిన వారికి కష్టాలనుంచి కాపాడి ఎల్లవేళలా దేవుడు రక్షణగా ఉంటాడని సందేశమిచ్చే హటరీలిక కథనమే హటరీళీ జరపడానికి కారణమని హేమాద్రికాండ, భవిష్యత్ పురాణం, ధర్మసింధు, నిర్ణయసింధు రుజువు చేస్తున్నాయి. హోలిక రాక్షస వర్గానికి చెందినదిగా గుర్తించినప్పటికీ... వాస్తవానికి ఆదిమ జాతి సంతతి లో పుట్టి, తనకంటూ ఒక విశిష్టతను కలిగిన త్యాగధనురాలు. రావణాసురుడు ఎంత గొప్ప శివభక్తుడో హటరీలిక కూడా అంతే భక్తురాలు బ్రహ్మదేవుని మెప్పించి మాయా వస్త్రాన్ని పొందిన ఘనత హటరీలికది హోళిక హిరణ్యకశిపుని సోదరి, కుమారుడైన ప్రహ్లాదుడు విష్ణు భక్తి పరాయణుడు కావడంతో అగ్రహించి, అతడిని ఎలాగైనా సరే వధించాలని అనేక ప్రయత్నాలు చేస్తారు. హిరణ్యకశిపుడు నిత్యం నారాయణ మంత్రం జపిస్తున్న ప్రహ్లాదుడు విష్ణుమూర్తి అనుగ్రహం వల్ల క్షేమంగా ఉంటారు. చివరకు హిరణ్యకశిపుడు ఒక ఉపాయం ఆలోచిస్తారు. బ్రహ్మదేవుడి వరం వల్ల హటరీలికకు మాయా వస్త్రం లభిస్తుంది. అది ఎంతటి భయంకరమైన అగ్ని అయిన ఆ వస్త్రాన్ని ధరిస్తే ఆహుతి కాలేదు. హటరీలికను ఆ వస్త్రాన్ని ధరించమని చెప్పి, ప్రహ్లాదుడిని ఆమె ఒడిలో కూర్చోబెట్టి, తన భటుల చేత నిప్పు అంటంప జేస్తాడు హిరణ్యకశిపుడు. విష్ణు మాయ చేత హటరీలిక కప్పుకున్న ఆ వస్త్రం గాలికి ఎగిరిపోయి ఆమె దగ్ధమవుతుంది. ప్రహ్లాదుడు మాత్రం క్షేమంగా బయట పడతాడు.

ఈ విధంగా హోలిక దగ్ధమైన వృత్తంతానికి ప్రతీకగా హోలీ వండుగ వ్యాప్తిలోకి వచ్చిందని చెబుతారు. అన్న మాట కాదనలేక రామాయణంలో సుగుణాల సీత ఎలాగో మరో కోణంలో హెలిక కూడా విస్వార్థమైన త్యాగ ధనురాలు. అరణ్యవాసం తర్వాత రాముడు సీతపై నీలాపనిందలు చేసి అగ్నిపరీక్ష పెడితే కూడా భర్త మాట జవదాటలేదు అలాగే హోలిక ప్రమాదం పొంచి ఉన్నదని తెలిసి కూడా తన సోదరుడు హిరణ్యకశిపుని ఆజ్ఞను కాదనకుండా తన మేనల్లుడైన ప్రహ్లాదునితో కలిసి అగ్ని ప్రవేశానికి పూనుకున్నది. ఆత్మ బలిదానానికైనా వెనకాడలేదు హటరీలిక. అంటే ఆనాటి ఆదిమజాతి వారి ఔదార్యం, ఆత్మత్యాగాలు ఎంత గొప్పవో పురాణాలను బట్టి అవగతమవుతున్నది. పూర్వకాలం నుంచి వారి వారసత్వ త్యాగాలు ఉన్నవే కదా.



# గొల్లపల్లి గ్రామానికి వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**-ఎల్లారెడ్డి సొసైటీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ**

**- పెద్ద ఎత్తున రైతుల పాల్గొనడం**



**కామారెడ్డి రూరల్ మార్చి 2 ప్రజా జ్యోతి**

రామారెడ్డి మండలం: గొల్లపల్లి గ్రామ రైతులు వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఎల్లారెడ్డి సొసైటీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. గ్రామ రైతు కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు, గ్రామ ప్రజలు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం వడ్లను అమ్మడానికి సమీప గ్రామాలకు లేదా దూర ప్రాంతాల కొనుగోలు కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. దీనివల్ల రవాణా ఖర్చులు పెరగడం మాత్రమే కాకుండా, ట్రాక్టర్లు, ఆటోలు అద్దెకు తీసుకోవాల్సి రావడం వల్ల అదనపు భారం పడుతోందన్నారు. ముఖ్యంగా చిన్న మరియు సన్నకారు రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలోనే వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులు నేరుగా ప్రభుత్వ మద్దతు ధరకు వడ్లు విక్రయించవచ్చని, మధ్యవర్తుల ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. అలాగే తూకం, తేమ శాతం వంటి విషయాల్లో పారదర్శకత ఉండాలని కోరారు. వర్షాకాలం, నిల్వ సమస్యల కారణంగా రైతులు మరింత నష్టపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ సభ్యులు వజపల్లి రాజనర్సు, కందూరి రాజయ్య, వజ్జపల్లి లింగం, రుద్రబోయిన అంజయ్య, గొల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు సమస్యను పై అధికారులకు నివేదించి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. గొల్లపల్లి గ్రామానికి వడ్ల కొనుగోలు కేంద్రం మంజూరు చేసి రైతులకు న్యాయం చేయాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమైతే వెంటనే నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# క్యాసంపల్లిలో మున్నూరు కాపు పెద్ద సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**-ఐక్యతే లక్ష్యం**

**- సమాజాభివృద్ధే ధ్యేయం అని నూతన అధ్యక్షుడు తోట లింగం స్పష్టం**

కామారెడ్డి రూరల్ మార్చి 2 ప్రజా జ్యోతి

కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామంలో మున్నూరు కాపు పెద్ద సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని సంఘ భవనంలో జరిగిన ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు హాజరై ఐక్య భావంతో కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడం విశేషంగా నిలిచింది.

సభ ప్రారంభంలో సంఘ పెద్దలు గత కార్యవర్గం సేవలను స్మరించుకొని అభినందనలు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గం ఎంపిక ప్రక్రియను నిర్వహించి, సభ్యుల సమ్మతితో ఏకగ్రీవంగా నాయకులను ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం ఇలా...

అధ్యక్షుడు -- తోట లింగం

ఉపాధ్యక్షుడు -- జోనగంటి సిద్ధయ్య

కోశాధికారి -- తోట సత్తయ్య

ప్రధాన కార్యదర్శి -- తోట ప్రవీణ్

సలహాదారులు -- తోట రాజు, బాలయ్య తోట రాజు, రాజయ్య తేలు, రాజయ్య తోట, సిద్ద రాములు

నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తోట లింగం మాట్లాడుతూ, “సంఘ ఐక్యతే మన బలం. సమాజంలోని ప్రతి కుటుంబాన్ని కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. యువతకు ఉపాధి మార్గదర్శక శిబిరాలు, విద్యార్థులకు విద్యా సహాయం, పేదలకు అవసరమైన సహకారం అందించడమే మా లక్ష్యం” అని పేర్కొన్నారు.

ఉపాధ్యక్షుడు జోనగంటి సిద్ధయ్య మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం సమష్టిగా పనిచేయాలని, సభ్యులందరి సూచనలు స్వీకరిస్తూ పారదర్శకంగా వ్యవహరిస్తామని తెలిపారు. కోశాధికారి తోట సత్తయ్య సంఘ ఆర్థిక వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి తోట ప్రవీణ్ సభ్యుల మధ్య సమన్వయం పెంపొందించడమే తన ముఖ్య బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

సభలో పలువురు సభ్యులు మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికలు సంఘ ఐక్యతకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమం ముగింపులో నూతన కార్యవర్గ సభ్యులను పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వరి, జొన్న పంటల పరిశీలన -- ఎరువుల దుకాణాల తనిఖీ



గాంధారి, మార్చి 02 (ప్రజాజ్యోతి)



గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల పరిశీలన నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రాజా లింగం, ఏఈఓతో కలిసి వరి మరియు జొన్న పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలలో కనిపిస్తున్న తెగుళ్లు మరియు వ్యాధులను రైతులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే గుర్తించి తగిన నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. కాలానుగుణంగా వ్యవసాయ సలహాలు తీసుకొని సరైన మోతాదులో పురుగుమందులు వినియోగించాలని రైతులను అప్రమత్తం చేశారు. అనంతరం పోతంగల్ కలాన్ మరియు గాంధారి కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. యూరియా నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి నిబంధనల ప్రకారం సరఫరా జరుగుతుందో లేదో ధృవీకరించినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

# హైందవ సేన నూతన కార్యవర్గం ఎన్నిక



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 2**

బీబీపేట మండలం లోని తుజాల్ పూర్ గ్రామంలో సోమవారం రోజున హైందవ సేన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఆనంద్ కుమార్ ఉపాధ్యక్షులుగా లక్ష్మణ యాదవ్, కోశాధికారిగా కనకరాజు, కార్యదర్శిగా సాయ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సూర్యం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఇట్టి హైందవసేన యూత్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడంలో తోడ్పడుతానని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో హైందవ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# గాంధారి మండలం అంతటా ఘనంగా కామదహనం కార్యక్రమాలు



**గాంధారి, మార్చి 02 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం సాయంత్రం కామదహనం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హోలీ పండుగను పురస్కరించుకుని సంప్రదాయ పద్ధతిలో గ్రామాల్లో యువత, మహిళలు, పెద్దలు పాల్గొని వేడుకలను ఘనంగా జరిపారు. గ్రామ దేవాలయాల సమీపంలో ఏర్పాటు చేసిన కామదహనం స్థలాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అగ్ని ప్రదర్శన చేశారు. అగ్నిచుట్టూ గ్రామస్తులు ప్రదక్షిణలు చేస్తూ చెడు శక్తులు దూరమై సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. పిల్లలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని హర్షాతిరేకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ కామదహనం ద్వారా చెడు అలవాట్లు, అనారోగ్యాలు దూరమై సమాజంలో ఐక్యత, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. వేడుకల అనంతరం కొన్నిచోట్ల సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తానికి గాంధారి మండలంలో కామదహనం వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో శాంతి, భద్రతా ఏర్పాట్ల మధ్య విజయవంతంగా సాగాయి.



# నర్సింగ్ రావుపల్లి ఫ్లైఓవర్‌పై ప్రమాదం -- తృటిలో తప్పిన విషాదం

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి మార్చి 2**

నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావుపల్లి సమీపంలోని జాతీయ రహదారి--161 ఫ్లైఓవర్‌పై సోమవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్న లారీ, అదే దిశగా వెళ్తున్న కారు ఒకదానికొకటి ఢీకొన్నాయి. స్థానికుల వివరాల ప్రకారం, కారు ముందుకు ఒక్కసారిగా కోతుల గుంపు రావడంతో డ్రైవర్ అప్రమత్తంగా వాహనాన్ని సైడ్‌కు తిప్పాడు. అయితే వెనుక నుంచి వస్తున్న లారీని తప్పించుకోలేక రెండు వాహనాలు ఢీకొన్నాయి.ప్రమాదం తీవ్రంగా కనిపించినప్పటికీ, అదృష్టవశాత్తూ ఎవరికి గాయాలు కాలేదు. వాహనాలకు మాత్రం స్వల్ప నష్టం వాటిల్లినట్లు సమాచారం. ప్రమాదంతో కొద్దిసేపు రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న హైవే సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను నియంత్రించారు.జాతీయ రహదారిపై తరచుగా కోతులు రాకపోకలు చేయడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు




ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకుని జంతువుల సంచారాన్ని నియంత్రించాలని వాహనదారులు కోరుతున్నారు.

# మద్యం మత్తులో తల్లికి చంపడం వెనుక గ్రామాల్లో ఉన్న వైన్స్ కార్యాలయం

**గ్రామాలలో ఉన్న బెల్ట్ షాపులు ప్రధాన కారణం కావా**

**గ్రామానికి ఊరి బయట ఉండాల్సిన వైన్స్ కార్యాలయం ప్రధాన రహదారి పక్కనే ఉండడం గతంలో అనేక ఆందోళనలు జరిగిన ఫిర్యాదులు ఇచ్చిన**

**చర్యలు ఎందుకు తీసుకోలే దాని వెనుక అంతర్యం ఏమిటి**

**కోటగిరి లో ఉన్న కొంతమంది స్వార్ధ రాజకీయ నాయకుల**

**మాయమాటల్లో ఆ పెద్ద సారు ఉన్నారా**

**ఓ బడా సారు మద్దతుగా ఉండడమే**

**చర్యలు తీసుకోవడంలో విఫలమా ఏది కారణం**



**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

మద్యానికి బానిస అయ్యిండు మద్యానికి డబ్బులు లేవు డబ్బుల కోసం పెన్షన్ డబ్బులు వచ్చే ఓ వృద్ధురాలు నవ మాసాలు కనీ పెంచిన మాతృమూర్తినే చంపడానికి వెనుకంజ వేయలేదు కసాయి కొడుకు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో మద్యానికి బానిసై డబ్బులు లేకపోవడంతో తల్లిని హతమార్చి అతి క్రూరంగా మూడుసార్లు కిరోసిన్ పోసి తగలబెట్టిన వైనం నెలకొనడం యావత్ రాష్ట్రానికి దేశానికే కలం వింపుగా తెచ్చింది. దీనికి ప్రధాన కారణం మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న వైన్స్ కార్యాలయం అదేవిధంగా ఊరికి దగ్గర ఉన్న వైన్స్ కార్యాలయం అదేవిధంగా గ్రామాల్లో విచ్చలవిడిగా పుట్టగొడుగుల వెలసిన బెల్ట్ షాపులే ప్రధాన కారణమా అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఏది నిజం అనేది ఈ ఉదాహరణ బట్టి తెలుస్తుందని ప్రజలు అంటున్నారు. వైన్స్ నిర్వాక్కులే ప్రత్యక్షంగా పరోక్షంగా బెల్టు షాపులకు నిర్వహణలో కారకులై ఈ విధంగా సంఘటనలు జరగడంలో కారకుల అవుతున్నారని అనుమానాలు, విమర్శలు మాత్రం సర్వత్వం వినిపిస్తున్నాయి. ఊరికి దగ్గరగా ప్రధాన రహదారి పక్కనే జనవాసల మధ్య వైన్స్ కార్యాలయం అనేక సంవత్సరాల నుంచి ఉందని దీని తొలగించాలని దీనివల్ల మహిళలు విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామ ప్రజలు ఆందోళన చేసిన వైనం నెలకొన్నప్పటికీ ఎక్సైజ్ శాఖ మామూలు తీసుకుంటూ అటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని ఓ బడా సారు కింది స్థాయిలో ఉన్న కొందరి స్వార్థం కోసం అధికారులపై ఒత్తిడి తెచ్చి వైన్స్ కార్యాలయం తీయనియకుండా అడ్డుపడుతున్నారని ఈ విషయంపై బడా సారుపై గుస్తాగా ప్రజలు కాలనీ ప్రజలు ఉన్నట్టు తెలుస్తుంది. ప్రజలకు ఆటంకం కలిగించే వైన్స్ కార్యాలయం విషయంలో ఓ బడా సారు ఇన్వాల్వ్మెంట్ కావడం సిగ్గుచేటని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగడానికి కారణం ఇక్కడున్న కొంతమంది స్వార్ధ రాజకీయ నాయకులు అయితే బడా సారు కూడా ప్రధాన కారకులు కారా ఒకవేళ భవిష్యత్తులో అనుకొని పెద్ద సంఘటనలు జరిగితే చూయిస్తాం అనే కోణంలో ప్రజలు ఎదురుచూస్తున్నట్టు ప్రచారం భారీగా జరుగుతుంది.

## మెండోరాలో చెత్త సమస్యకు సర్పంచ్ వినూత్న చెక్

**మెండోరా: మార్చ్/02 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండల కేంద్రంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తున్న ప్రజలకు మెండోరా సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ వినూత్న ఆలోచనతో గట్టి చెక్ పెట్టారు. చెత్త ట్రాక్టర్ వచ్చే వరకు వేచి చూడకుండా రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో చెత్త వేయడంతో గ్రామంలో దుర్వాసన, దోమల సమస్య తీవ్రంగా మారింది.ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రజలు తరచుగా చెత్త వేస్తున్న ప్రాంతాల్లో దేవుళ్ల చిత్రాలను పెయింటింగ్ రూపంలో వేయించడంతో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. దేవుళ్ల చిత్రాలు ఉండటంతో అక్కడ చెత్త వేయడానికి ప్రజలు వెనుకడుగు వేస్తున్నారు.

గ్రామంలో పరిశుభ్రత పెరగడంతో పాటు చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు ఆదర్శంగా మారింది.




## ఘనంగా హోలీ సాంస్కృతిక కార్యక్రమాలు

**చందూరు ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా చందూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కారేగం తండా బంజారా సోదరులు ఘనంగా హోలీ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను అలరింప చేశారు. కోలాటలు, నృత్యాలతో గిరిజన సంస్కృతిగా సాంప్రదాయ పాటలతో పలువురిని కనువింపు చేశారు. సుమారు 500 సంవత్సరాల క్రితం నుంచి ఘనంగా హోలీ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో, ఆయన ఆశీర్వాదంతో ఈ కార్యక్రమం నిర్వహించబోతామని గిరిజన సోదరులు తెలిపారు. బంజారా సోదరులంతా ఐక్యమత్యంతో ఉండడం కోసం, సేవాలాల్ మహారాజు పై భక్తితో ఈ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని బంజర సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ కర్ణం సాయి రెడ్డి అదేవిధంగా ప్రముఖ నాయకులు సంఘం శ్రీనివాస్ గౌడ్ తో పాటు నాయకులు అంబర్ సింగ్, నాయకులు, లీడర్లు పాల్గొన్నారు.



## ఉత్సాహ కాంతుల్లో మెరిసిన కామదహనం వేడుకలు

**- గ్రామ శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రత్యేక పూజలు.**



**పెద్ద కొడప్‌గల్, మార్చి 02: (ప్రజాజ్యోతి)**

హోలీ పండుగను పురస్కరించుకుని మండలంలోని పెద్ద కొడప్‌గల్ గ్రామంలో కామదహనం వేడుకలను సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రధాన కూడలిలో కట్టెలను సమీకరించి సంప్రదాయ పద్ధతిలో చితిని సిద్ధం చేశారు. పూజారుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ శాంతి, సుభిక్షాల కోసం ప్రార్థనలు చేశారు.

అనంతరం చితికి నిప్పంటించగా గ్రామస్థులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. చెడు పై మంచి గెలుపుకు ప్రతీకగా కామదహనం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. మహిళలు హారతులు పట్టి పాల్గొనగా, యువత ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

కామదహనం అనంతరం గ్రామస్తులు పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి.

## అపార్ట్మెంట్లో కామ దహనం



**కామారెడ్డి ప్రతినిధి మార్చ్ 02 (ప్రజాజ్యోతి)**

శ్రీ సాయి మణికంఠ అపార్ట్మెంట్ వద్ద అపార్ట్మెంట్ కుటుంబ సభ్యులు కామ దాన కార్యక్రమంలో కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు మణికంఠ అపార్ట్మెంట్ అధ్యక్షులు అజయ్ సెక్రెటరీ హరీష్ క్యాషియర్ మల్లారెడ్డి రాజు రాజేశ్వర్ సుఖేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

## పట్టపగలే వెలుగుతున్న విద్యుత్ బల్బులు

**చందూరు ప్రజా జ్యోతి**

నిజామాబాదు జిల్లా చందూరు మండల కేంద్రంలో పట్టపగలే వెలుగుతున్న బల్బులు ఇలాగైతే విద్యుత్తు వృధా కాదా అని ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు .దీనిపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు



## తిరుమన్ పల్లి ఎల్లమ్మ కాలువ శుభ్రత సర్పంచ్ పర్యవేక్షణలో జెసిపితో క్లీనింగ్






**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్ 2**

ఇందల్వాయి మండలంలోని తిరుమనపల్లి గ్రామంలో ఎల్లమ్మ గుడి సమీపంలో ఉన్న కాలువను జెసిపి యంత్రంతో శుభ్రపరిచారు గ్రామ సర్పంచ్ చింతల కిషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది వార్డ్ మెంబర్ భాస్కర్ గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలువలో పెరుక్కుపోయిన మురుగునీరు చెత్త వల్ల దుర్వాసన దోమలు పెరుగుదల సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జెసిపి సహాయంతో కాలువను పూర్తిగా శుభ్రం చేసి నీటి ప్రాము సజీవుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతల కిషన్ మాట్లాడుతూ గ్రామంలో చుట్టుపక్కల ఉన్న డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులు సూచించారు. పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను దూరంగా ఉంచుకోవచ్చని ఆయన తెలిపారు గ్రామంలో ఎక్కడ ఏ పని జరిగిన తానే దగ్గరుండి పర్వేక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ కారోబార్  నరేందర్ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## గల్ఫ్ పరిస్థితుల నేపథ్యంలో నిజామాబాద్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 2 (ప్రజా జ్యోతి)**

గల్ఫ్ దేశాలలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 24 గంటల పాటు పనిచేసే ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడించారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం న్యూఢిల్లీ లో ఒక ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఇప్పటికే ఏర్పాటు చేసింది. అక్కడి అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిజామాబాద్ జిల్లాలోనూ ఈ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు.

ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో ఉన్న నిజామాబాద్ జిల్లా పౌరుల వివరాలు తెలుసుకోవడానికి లేదా అత్యవసర సమాచారం అందించడానికి వారి కుటుంబ సభ్యులు ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని సూచించారు.

24ఐ7 కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు:
నిజామాబాద్ పోలీస్ కంట్రోల్ రూమ్: 8712659700
పోలీస్ కంట్రోల్ రూమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్: 8712659821




ఎటువంటి అత్యవసర పరిస్థితులైనా వెంటనే పై నంబర్లను సంప్రదించాలని కమిషనర్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారులతో సమన్వయం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సహజ రంగులతో సంప్రదాయబద్ధంగా హోలీ జరుపుకుందాం

### -జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు
### - లోతట్టు ప్రాంతాల్లో జాగ్రత్తలు అవసరం: కమిషనర్

నిజామాబాద్ రూరల్: మార్చి, 2 (ప్రజా జ్యోతి) హోలీ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగను ప్రశాంత వాతావరణంలో, సాంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని సూచించారు. రసాయనిక రంగులను ఉపయోగించకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు.

హోలీ పండుగ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు.

హోలీ అనంతరం చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు చేసే సమయంలో యువత తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవసరమైతే ఆయా ప్రాంతాల్లో కూడా బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు.

జిల్లా ప్రజలందరూ శాంతియుతంగా, సఖ్యతతో హోలీ పండుగను జరుపుకుని పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## నిజామాబాద్‌లో హోలీ సందర్భంగా ప్రత్యేక ఆంక్షలు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 2 (ప్రజా జ్యోతి)**

హోలీ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్., తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హోలీ వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

ఆంక్షల వివరాలు:

ఇష్టం లేని వ్యక్తులు, ప్రదేశాలు లేదా వాహనాలపై బలవంతంగా రంగులు లేదా రంగు నీటిని చల్లడం పూర్తిగా నిషేధం.

బహిరంగ ప్రదేశాల్లో ఇష్టపడని వ్యక్తులపై రంగులు పూయడం నిషేధం.

ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలతో సామూహికంగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించడం నిషేధం.

ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై నగర పోలీసు చట్టం ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి.

ఈ ఆంక్షలు మార్చి 2 సాయంత్రం 6 గంటల నుండి మార్చి 5 ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని కమిషనర్ స్పష్టం చేశారు.

అదనంగా, శాంతిభద్రతల దృష్ట్యా కల్లు దుకాణాలు, కల్లు డిపోలు, ఐఎంఎల్ (ఎ-4) షాపులు, 2-బి బార్లు, క్లబ్బులు, టి.డి-1 మరియు సిఎస్-2 లైసెన్స్ కలిగిన మద్యం విక్రయ కేంద్రాలు మార్చి 3 సాయంత్రం 6 గంటల నుండి మార్చి 5 ఉదయం 6 గంటల వరకు మూసివేయబడతాయని తెలిపారు.

జిల్లా ప్రజలు పరస్పర గౌరవంతో, సఖ్యతతో హోలీ పండుగను జరుపుకుని పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## హోలీ పండుగ నేపథ్యంలో మద్యం దుకాణాలు తాత్కాలికంగా మూసివేత

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య వెల్లడి




నిజామాబాద్ ఆ రూరల్; మార్చి, 2 (ప్రజా జ్యోతి) హోలీ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను పరిరక్షించేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడించారు. సెక్షన్ 20(1) తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్--1968 ప్రకారం కామదహనం మరియు హోలీ పండుగలను దృష్టిలో ఉంచుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో ఉన్న అన్ని కల్లుదుకాణాలు, కల్లు డిపోలు, ఐఎంఎల్ (ఎ-4) షాపులు, 2-బీ బార్లు, క్లబ్బులు, టిడి-1 మరియు సిఎస్-2 లైసెన్స్ కలిగిన మద్యం విక్రయ కేంద్రాలు తాత్కాలికంగా మూసివేయబడనున్నట్లు తెలిపారు.

ఈ మేరకు మార్చి 3, 2026 సాయంత్రం 6 గంటల నుంచి మార్చి 5, 2026 ఉదయం 6 గంటల వరకు అన్ని మద్యం విక్రయ కేంద్రాలు పూర్తిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

పండుగ సందర్భంగా ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ పండుగను ఆనందంగా, సఖ్యతతో జరుపుకోవాలని ఆయన సూచించారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు



**నిజామాబాద్ రూరల్: మార్చి, 2 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య,  ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం అదనపు డి.సి.పి (అడ్మిన్) శ్రీ జి. బస్వారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు, సిబ్బంది ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అదనపు డి.సి.పి మాట్లాడుతూ, దుద్దిళ్ల శ్రీపాదరావు సౌమ్య స్వభావం కలిగిన ప్రజానాయకుడిగా ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యులై విశిష్టమైన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. స్పీకర్‌గా పనిచేసిన సమయంలో ఆయన చూపిన నిజాయితీ, నిరాడంబరత, నిబద్ధత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్లు శ్రీ శంకర్, బషీర్, శ్రీనివాస్, పి.సి.ఆర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ వీరయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ సతీష్, సి.ఎస్.బి సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది, సెంట్రల్ కంప్లైంట్ సెల్ సిబ్బంది, సిసిఆర్బి సిబ్బంది మరియు జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి సార్లు జర ఇటు చూడరాదు

వర్ని ప్రజా జ్యోతి

నిజామాబాద్ జిల్లా వకీల్ ఫారం కు సంబంధించిన బోర్డు కింద పడిపోయిందని ఇలాగైతే వాహన పదాలకు ప్రయాణికులకు ఎలా తెలుస్తుందని ఆర్ అండ్ బి అధికారులు జర ఇటు చూడరాదే అని ప్రయాణికులు, ప్రజలు అంటున్నారు



# నాయకపోడ్ కుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు

## సిరికొండ మండల నూతన బాడీ ఏకగ్రీవ ఎన్నిక

**నిజామాబాద్ రూరల్: మార్చి, 2 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలో నాయకపోడ్ కుల సభ్యులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించి నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం జిల్లా ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం అధ్యక్షులు గాండ్ల రాంచందర్, ఉపాధ్యక్షులు భూమన్న సమక్షంలో జరిగింది. సమాజ అభ్యున్నతి, ఐక్యత, సంక్షేమ కార్యక్రమాల బలోపేతం లక్ష్యంగా నూతన బాడీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నూతన మండల కమిటీ వివరాలు:
అధ్యక్షులు: కల్లెం శ్రీనివాస్
కార్యనిర్వాహక అధ్యక్షులు: శేరి నరశయ్య
ఉపాధ్యక్షులు: కల్లెం నర్సయ్య (సర్పంచ్, చీమన్‌పల్లి)
కార్యదర్శి: ఎర్రోళ్ల రమేష్
సహాయ కార్యదర్శి: చంద్రశేఖర్
కోశాధికారి: కంచు ప్రశాంత్



సలహాదారులు: సురాని రాజు, రెడ్డి రమేష్, శేరి నర్సయ్య, జంగలి లింగన్న, దుంపల సాయిలుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నాయకపోడ్ సమాజ అభివృద్ధి కోసం విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల అమలులో సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ యువతను ముందుకు తీసుకెళ్లే దిశగా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండలంలోని నాయకపోడ్ కుల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పీజీ, ఇంటిగ్రేటెడ్ కోర్సుల పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి

**1905 మందిలో 1798 మంది హాజరు ఒకరు మాల్ ప్రాక్టీస్‌గా గుర్తింపు**

**నిజామాబాద్ రూరల్: మార్చి, 2 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ మరియు ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలుకొనసాగుతున్నాయి. ఎం.ఏ., ఎం.ఎస్సి., ఎం.కామ్., ఎం.బి.ఏ., ఎం.సి.ఏ. కోర్సులతో పాటు 5 సంవత్సరాల రెగ్యులర్ ఇంటిగ్రేటెడ్ మొదటి మరియు 7వ సెమిస్టర్ పరీక్షలు జిల్లాలోని వివిధ కేంద్రాల్లో నిర్వహిస్తున్నారు.
పరీక్షా కేంద్రాలు:గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ (నిజామాబాద్), నిజామాబాద్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్,గవర్నమెంట్ ఆర్ట్స్ & సైన్స్ కాలేజ్,గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్,ఎస్.ఆర్.ఎన్.కె గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్,యూనివర్సిటీ కాలేజ్,యూనివర్సిటీ కాలేజ్,యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్.ఈ రోజు మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు మొత్తం 1905 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 1798 మంది పరీక్షలకు హాజరయ్యారు. 106 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఒక విద్యార్థిని మాల్ ప్రాక్టీస్ కేసుగా గుర్తించినట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ వెల్లడించారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, కట్టుదిట్టమైన పర్యవేక్షణలో కొనసాగుతున్నాయని విశ్వవిద్యాలయ వర్గాలు తెలిపాయి.

# ఫుడ్ ఇన్స్పెక్టర్ల జాడ ఏది

**సుచి శుభ్రత పారిశుద్ధ్యం ఉండదు**
**ప్లేట్కు 35 రూపాయలు వసూలు చేస్తారు కానీ శుభ్రత ఉండదు నీటి సౌకర్యం సరిగా ఉండదు**
**తాగునీటి ఆడనే చేతులు కడిగేది ఆడనే**
**ఇలాగైతే వ్యాధులు రావా**
**మరిగిన నూనెలోనే తినుబండరాలు చేస్తూ ప్రజలకు మోసం చేస్తున్న హోటల్ల యజమానులు**





ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో హోటల్ లో పరిస్థితి మొదలు ఈ వెనుక గొయ్యి అన్న చందక మారింది ప్రజలకు టిఫిన్ కానీ ఇతర తినుబండారాన్న విషయంలో మరిగిన నూనెలో తినుబండలు తయారు చేస్తున్నారని నీటి సౌకర్యం సరిగా ఉండా బోదు అని చేతులు కడిగే ప్రదేశం సరిగా ఉండదని ఉమ్మడి వర్ని మండలం చందూరు మోస్రా రుద్రూరు కోటగిరి పోతంగల్ తో పాటు పలుచోట్ల టిఫిన్ సెంటర్లో ఇదే పరిస్థితి అని అదే విధంగా చాయ్ హోటల్లో కడిగిన నీటిలోనే గ్లాస్ కడిగి అదే గ్లాసుల్లో చాయిస్తున్న వైనం ఛాయలో వివిధ కెమికల్ కలుపుతున్నారని హానికరమైన పదార్థాలు కూడా రుచి కోసం కలుపుతున్నారని దీనివల్ల ప్రజలకు తీవ్ర వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నాయని కెమికల్ తో కలిసిన పాలు అదేవిధంగా ఇతర కెమికలు ఉపయోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు అనారోగ్యం పాలు అయ్యే అవకాశం చేస్తున్నారు దీనిమీద ఫుడ్ ఇన్స్పెక్టర్ దృష్టి పెట్టకపోవడం విడ్డూరమని ఫుడ్ ఇన్స్పెక్టర్ల జాడ లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వీటివల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతూ ఆసుపత్రి పాలవుతున్నప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడం జిల్లాలో ఫుడ్ ఇన్స్పెక్టర్ల జాడ కనుమరుగైందని ఎక్కడ ఉన్నారు? ఎప్పుడు వస్తారో ఎవరికి తెలియదని ప్రజలు మండిపడుతున్నారు. ఫుడ్ డిపార్ట్మెంట్ పరిస్థితి చాలా అధ్వానంగా మారిందని ఫుడ్ తయారీ చేసే వారిపై యాక్షన్ తీసుకోకపోగా అందులో అంటే నిజామాబాద్ జిల్లాల్లో కొంతమంది అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ బేస్ మీద చేసేవారు గ్రామీణ స్థాయిలో పట్టణ స్థాయిలో పోయి భారీగా వసూళ్ల పర్వం చేస్తూ డబ్బు బాగానే సంపాదిస్తున్నారని ఫుడ్ డిపార్ట్మెంట్ కేవలం వసూళ్ల పర్వముగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి.

# హోలీ పండుగను ఘనంగా జరుపుకున్న ఇందల్వాయి వై గ్రామ ప్రజలు



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 2**

ఇందల్వాయి మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో సోమవారం హోలీ పండగను ఘనంగా జరుపుకున్నారు.మంగళవారం చంద్రగ్రహణం ఉండడంతో ఆదివారం రాత్రి కామ దహనం నిర్వహించి ఒక్కరోజు ముందుగానే హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.చిన్న పెద్ద అనే తేడా లేకుండా రంగులలో మునిగితేలారు. ఆదివారం రాత్రి కోలాటాలతో ఆటపాటలతో పలువురిని ఆకర్షించాయి. గ్రామాలలో హోలీ పండుగలు ఘనంగా జరుపుకున్నారు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ మాజీ ఎంపిటిసి సుధాకర్ఆటో యూనియన్ సభ్యులు కమ్మరి నిఖిల్ బి గంగారం తొగరి సాయిలు సాకలి రామచందర్ తుమ్మల సత్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రైతు వేదికలో వార్డ్ సభ్యులకు శిక్షణ.

**కమ్మర్ పల్లి మార్చ్ ,2 ప్రజా జ్యోతి.**

కమ్మర్‌పల్లి మండలంలోని రైతు వేదికలో ఎనిమిది గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు గ్రామాభివృద్ధి అంశాలపై శిక్షణ నిర్వహించారు. గ్రామ స్థాయిలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,నిధుల వినియోగం ప్రతి గ్రామం సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను సకాలంలో ప్రజలకు అందించేలా వార్డు సభ్యులు చురుకుగా వ్యవహరించాలని అధికారులు అన్నారు.శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్, ఎంపీ ఓ సదాశివ్,ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు కారోబర్లు, ఎంపీడబ్ల్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కట్టెల మిషనరీ సౌండ్ వల్ల ఇబ్బంది పాలవుతున్నాం

**ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు**

**మోస్రాగోవూరు**

నిజామాబాద్ జిల్లా మోస్రా మండలం గోవూరు గ్రామంలో కట్టెల మిషనరీ జనావాసాలు నివసించే ప్రదేశంలో ఇంటి పక్కనే ఓ వ్యక్తి పెట్టడం జరిగిందని భీకరమైన సౌండ్ వల్ల నిద్ర రావడం లేదని సౌండ్ పొల్యూషన్ వల్ల అనారోగ్యం పాలు అవుతున్నమని తమ గోడు గురించి అధికారులకు చెప్పిన పట్టించుకోవటం లేదని, విపరీతంగా శబ్దం వచ్చి జనాలకు ఇబ్బంది పాలు చేసే మిషనరీని ఊరి బయట పెట్టాలని బాధితులు కోరడం జరిగింది. ఇప్పటికైనా తమ గోడును పట్టించుకోవాలని గోవూరు గ్రామపంచాయతీ ఎదుట ఓ వ్యక్తి నిరసన చేసిన వైనం నెలకొంది.

